క్లుప్తంగా

మహనీయుల జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : ఈ నెల 5నుంచి 14వ తేదీ వరకు చేపట్టిన మహనీయుల జయంతోత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం పట్టణ కేంద్రంలో జయంతోత్సవాల కమిటీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మహనీయుల జయంతి ఉత్సవ కమిటీ నాయకులు బట్టు రామచంద్రయ్య, దొనకొండ రాములు, కొత్త బాలరాజ్, కొల్లూరి రాజు, సురుపంగ శివలింగం, కర్తాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడిగా తౌర్ర విష్ణు


తౌర్ర విష్ణును సన్మానిస్తున్న పద్మశాలి సంఘం నాయకులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో పద్మశాలి సంఘం సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా తౌర్ర విష్ణును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిని సంఘం సభ్యులు సన్మానించారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు రచ్చ గోవర్ధన్, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు ఎలగందుల మహేష్, నాయకులు సుల్తాన్ పురుషోత్తం, నోముల యాదగిరి, ఎలగందుల శ్రీను, రచ్చ భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

ఎండిన పంట పొలాల పరిశీలన


ఎండిపోయిన వరిపొలాన్ని పరిశీలిస్తున్న నాయకులు

రాజాపేట : మండలంలోని నెమిల గ్రామంలో ఎండిన పంట పొలాలను మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. బాధిత రైతులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సీపీఐ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం మాట్లాడుతూ రాజాపేట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలన్నారు. పంట ఎండిపోయి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పండుగ పెద్దులు, కొత్త రాంరెడ్డి, నీల నర్సింహులు, పండుగ కిష్టయ్య, పొన్నం సిద్దులు, జీడిపల్లి రాజిరెడ్డి, డొంకెన రవి, కల్లూరి నర్సిరెడ్డి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దంతూర్ గ్రామానికి చెందిన సిద్దగోని మల్లయ్యకు ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 34వేల చెక్కును మంగళవారం బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గోరుకంటి రవీందర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దోటి కుమార్, నాయకులు మాకోలు శ్రీనివాస్‌యాదవ్, చంద్రయ్య, గోరుకంటి సాయికుమార్, బాలయ్య, నరసమ్మ, శ్రీశైలం, అనిల్, గోపాల్, శివ, పవన్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీచెన్నకేశవ స్వామి జాతర ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని గుజ్జ గ్రామంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి జాతర మంగళవారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

అనారోగ్యంతో మాజీ కౌన్సిలర్ మృతి


ఫతే మహమ్మద్ (ఫైల్)

భువనగిరిటౌన్ : మున్సిపల్ మాజీ కౌన్సిల్ ఫతే మహమ్మద్(బోటామియా) అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మృతి చెందారు. ఆయన మృతి పట్ల పలువురు నాయకులు సంతాపం తెలిపారు. మంగళవారం భువనగిరిలో ఆయన అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

ఆర్థికసాయం అందజేత


ఆర్థికసాయం అందిస్తున్న జిల్లాల శేఖర్‌రెడ్డి

మోటకొండూర్: మండలంలోని చాడ గ్రామానికి చెందిన చింతకింది రాములు ఇటీవల మృతి చెందాడు. పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సొసైటీ తరఫున రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గంధమల్ల జహంగీర్, ఎండీ మహ్మద్, కిరణ్‌రెడ్డి, చాడ శౌధర్‌రెడ్డి, పైళ్ల విఠల్‌రెడ్డి ఉన్నారు.

నాసిరకం పనులు.. నాణ్యతకు తిలోదకాలు

- గ్రామాల్లో ఈజీఎస్ నిధులతో చేపట్టిన సీసీరోడ్ల నిర్మాణాలు
- నాణ్యతను పట్టించుకోకుండా హడావుడిగా పనులు
- కొరవడిన అధికారుల పర్యవేక్షణ
- కొద్ది రోజులకే పగుళ్లు పడుతున్న రోడ్లు


పాలడుగులో పగుళ్లు పట్టిన సీసీరోడ్డు


దత్తప్పగూడెంలో ధ్వంసమైన రోడ్డు

మోత్కూరు : మండలంలోని పలుగ్రామాల్లో ఈజీఎస్ నిధులతో వేస్తున్న సీసీ రోడ్లు మూణ్నాళ్ల ముచ్చటగా మారుతున్నాయి. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా పనులు పూర్తిచేయాలనే లక్ష్యంతో కాంట్రాక్టర్లు నాణ్యతను పట్టించుకోకుండా హడావుడిగా పనులు చేసేసి చేతులు దులుపుకుంటుండడంతో కొద్ది రోజులకే రోడ్లు పగుళ్లు పడుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

రూ.45లక్షలు మంజూరు..

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి మండలానికి రూ.45 లక్షల నిధులు మంజూరయ్యాయి. దీంతో మండలంలోని దాచారం, దత్తప్పగూడెం, అనాజీపురం, పాలడుగు, పనకబండ, పాడిచేడు, సదర్శాపురం గ్రామాలకు రూ.5 లక్షల చొప్పున, పాటిమట్ల గ్రామానికి రూ.10 లక్షల చొప్పున నిధులు కేటాయించారు. ఈ నిధులతో ఆయా గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు గ్రామాల ప్రత్యేకాధికారులు పంచాయతీ తీర్మానం చేసి ఇవ్వగా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయి. కానీ, సంబంధిత పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ సీసీ రోడ్డు నిర్మాణం పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్న విమర్శలు వినిపిస్తూ ఉన్నాయి. గడువులోగా పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో నాణ్యతపై దృష్టి పెట్టడం లేదని..అధికారులు కూడా పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. సీసీ రోడ్డు వేసిన తరువాత రోడ్డుపై వరి గడ్డి లేదా మట్టి కట్టలు కట్టి కనీసం వారం రోజులు వాటర్ క్యూరింగ్ చేయాల్సి ఉండగా ఆ పని కూడా చేయకపోవడంతో సీసీ రోడ్లపై అక్కడక్కడ పగుళ్లు పడుతున్నాయి. సిమెంటుకు తగు మోతాదులో ఫ్లయాష్ కలుపకపోగా ఫ్లయాష్ డస్ట్ అధికంగా పోస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. నాసిరకంగా సిమెంట్ రోడ్లు నిర్మించడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు సీసీ రోడ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించి నాణ్యతా ప్రమాణాలతో రోడ్ల వేసేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

అక్కడక్కడ పగుళ్లు వస్తున్నాయి



మా ఇంటి ముందు ఇటీవల సీసీ రోడ్డు వేశారు. సీసీ రోడ్డుపై మట్టి కట్టలు కట్టలేదు. వరి గడ్డి పరుచ లేదు. నేరుగా సీసీపై వాటర్‌పోసిన అవి వెంటనే జారిపోతున్నాయి. వాటర్ క్యూరింగ్ కాకపోవడంతో సీసీ రోడ్డుపై అక్కడక్కడ పగుళ్లు వస్తున్నాయి. రోడ్డు వాటర్ క్యూరింగ్ అయ్యే విధంగా చూడాలని కోరుతున్నాం.

– గొలుసుల యాదగిరి, దత్తప్పగూడెం

అధికారుల పర్యవేక్షణ కరువైంది



సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదు. సిమెంటు, కంకర తగిన విధంగా కలుపక పోవడంతో రోడ్డు నాసిరకంగా తయారై నిర్మిస్తుండగానే పగుళ్లు పడుతున్నాయి. దీనికి తోడు వాటర్ క్యూరింగ్ సక్రమంగా చేయడం లేదు. అధికారుల పర్యవేక్షణ కూడా కరువైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సీసీ పనుల్లో నాణ్యత పాటించేలా చూడాలి.

– గుంటి సతీష్, దత్తప్పగూడెం

నాణ్యత పాటించేలా చూస్తాం

గడువు ముగుస్తుండడంతో గ్రామాల్లో చేపట్టిన సీసీరోడ్డు పనులన్ని ఒకేసారి జరుగుతున్నాయి. సీసీ రోడ్ల పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా చర్య తీసుకుంటాం. సక్రమంగా వాటర్ క్యూరింగ్ అయ్యే విధంగా చూస్తాం.

– మంగులాల్, డీఈఈ

డ్రెయినేజీపై అక్రమ నిర్మాణాలు



భువనగిరిటౌన్ : జిల్లా కేంద్రంలోని జంఖానా చౌరస్తా వద్ద గల డ్రెయినేజీపై అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. సమీపంలోని ఇళ్ల యజమానులు డ్రెయినేజీని ఆక్రమించుకుని స్లాబ్ వేస్తున్నారు. పట్టపగలు, జనసంచారం ఉండే ప్రదేశాల్లో నిర్భయంగా డ్రెయినేజీలపై అక్రమ నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఇదే డ్రెయినేజీపై అక్రమ నిర్మాణం చేపడితే స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఆ నిర్మాణాలు కూల్చివేశారు. అయితే కూల్చిన కొద్దికాలానికే మళ్లీ కబ్జాదారులు డ్రెయినేజీపై నిర్మాణాలు చేపట్టడం గమనార్హం. మున్సిపల్ అధికారులు స్పందించి అక్రమ కట్టడాలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

రామన్నపేట: భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు గొరిగె సోములు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లేబర్ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్నటువంటి క్లయిమ్‌ల కోసం రోజుల తరబడి తిరగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఉచితంగా ఇసుకను సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో తరిగొప్పుల వెంకట్‌రెడ్డి, రాసాల రమేష్, గొరిగె ఆదిమల్లేష్, బక్కీరు చెన్నయ్య, నూకల సైదులు, అంకమరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పాదయాత్రను జయప్రదం చేయాలి

మోటకొండూర్: ఈ నెల 4న యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం నుంచి ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసం వరకు చేపట్టనున్న పాదయాత్రను జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొట్ల యాదయ్య, యువజన విభాగం మండల అధ్యక్షుడు బీస కృష్ణంరాజుగౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎగ్గిడి కృష్ణ, భూమండ్ల సుధీర్, బొట్ల నర్సింహ్మా, అంబాల హరీష్‌గౌడ్, జివిలికపల్లి వెంకటేష్, గంధమల్ల మధు, బొట్ల ప్రశాంత్ పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తా


యాదగిరిగుట్టలో గొంగిడి మహేందర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

యాదగిరిగుట్ట: ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ పరిశ్రమ కార్మికుల సంక్షేమానికి కృషి చేస్తానని ఆ పరిశ్రమ బీఆర్ఎస్‌కేవీ అధ్యక్షుడు, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఇటీవల జరిగిన ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్స్ పరిశ్రమ కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికల్లో బీఆర్ఎస్‌కేవీ గెలిచిన సందర్భంగా మంగళవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ అండదండలతో సీఐటీయూ, మిత్రపక్ష కార్మిక సంఘాలు ఎన్ని కుట్రలు చేసిన ఎక్స్‌ప్లోజివ్స్ పరిశ్రమ కార్మికులు తనపై నమ్మకంతో మూడో సారి బీఆర్ఎస్‌కేవీని గెలిపించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గడ్డమీది రవీందర్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు భూషి మహేష్ మాదిగ, రాష్ట్ర కార్యదర్శి బైరపాక నాగరాజు, జిల్లా అధికార ప్రతినిధి గుర్రం మహేందర్, నియోజకవర్గ ఇన్చార్జ్ బొట్ల శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు ఇటికాల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి మీసాల ఉప్పలయ్య, సీనియర్ నాయకులు రాములు, వివిధ మండలాల అధ్యక్షులు చిరంజీవి పరమేష్, మురళి, మద్యపాక శ్రీను, నరేందర్, వేణు, సాయికుమార్, నల్ల తిరుమలేష్, రామచంద్ర, సిద్దులు తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం


పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

యాదగిరిగుట్ట: పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు మంగళవారం మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను తీసుకొస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవా లన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు పద్మ, నియోజకవర్గ ఇన్ చార్జ్ గుడ్ల వరలక్ష్మి, మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, పట్టణ అధ్యక్షుడు భిక్షపతి, మండల అధ్యక్షుడు బాలరాజు, మాజీ పట్టణ అధ్యక్షుడు భరత్ పాల్గొన్నారు.

దర్శనం ప్రశాంత్‌కు సన్మానం


ప్రశాంత్‌ను సన్మానిస్తున్న వీహెచ్‌పీ నాయకులు

రాజాపేట : అగ్నివీర్ ఉద్యోగానికి ఎంపికైన మండలంలోని రేణికుంట గ్రామానికి చెందిన యువకుడు దర్శనం ప్రశాంత్‌ను మంగళవారం విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేశానికి సేవ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి బూర్గు సంతోస్‌రెడ్డి, నాయకులు పబ్బోజు శ్రీరాములు, ఆడెపు బాలకృష్ణ, కొలను పాక మహేష్, బల్ల హేమంత్, సిలివేరు ఆంజనేయులు, గరినేపల్లి వెంకటేశ్ పాల్గొన్నారు.

పేదలకు సన్నబియ్యం అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి


భువనగిరిటౌన్ : సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్


మోత్కూరు : దత్తప్పగూడెంలో సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్


చౌటుప్పల్: సన్నబియ్యం పంపిణీ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి

భువనగిరిటౌన్ : ప్రతి నిరుపేద కుటుంబానికి సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం భువనగిరి పట్టణంలోని రేషన్ దుకాణం -3 వద్ద కలెక్టర్ హనుమంతరావుతో కలిసి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కూలిపోయే ప్రాజెక్టుల మీద డబ్బులను ఖర్చు చేశారే తప్పా ఏనాడు పేదలకు సన్న బియ్యం ఇవ్వాలనే ఆలోచన చేయలేదని విమర్శించారు. భువనగిరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. హెచ్ఎండీఏ నిధుల ద్వారా నియోజకవర్గానికి రూ. 56.18 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామలింగం, టీపీసీసీ సభ్యుడు తంగళ్లపల్లి రవికుమార్ పాల్గొన్నారు.

సన్నబియ్యం పంపిణీతో ప్రజలకు మేలు

బీబీనగర్: సన్నబియ్యం పంపిణీతో ప్రజలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణారెడ్డి, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వనజ, ఇన్‌చార్జ్ తహసీల్దార్ భగత్, పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, గోళి పింగళ్‌రెడ్డి, రామాంజనేయులు, శ్యామ్‌గౌడ్, సత్తిరెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే మందుల సామేలు

అడ్డగూడూరు : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రేషన్ దుకాణం -2లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందన్నారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, ఏఎస్ఓ రోజా రాణి , డీటీఎస్ నర్సింగరావు, మోత్కూర్ మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్ విద్యాసాగర్, డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు గంగేశ్వర్, డీలరు గట్టు వీరేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మనగొటి జోజి, బమ్మగాని అంజమ్మ, కొప్పుల నిరంజన్, ఇటికాల చిరంజీవి ,పాశం సత్యనారాయణ, కొమ్మ సత్యనారాయణ పాల్గొన్నారు.

సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మోత్కూరు: సన్నబియ్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో రేషన్ దుకాణం నం.6లో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఎం.ఉపేందర్, సివిల్ సప్లయ్ ఏఎస్‌వో రోజారాణి, ఆర్ఐ దాసరి శ్రీనివాస్, సుమన్, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, యాదగిరిరెడ్డి, రాచకొండ బాలరాజు గౌడ్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

సంస్థాన్ నారాయణపురం: ప్రజా సంక్షేమం, అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం మండలం కేంద్రంలో ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణ, డీటీసీఎస్ బాలమణి, పీఏసీఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, మాజీ ఎంపీపీలు గుత్త ఉమాదేవి, ప్రేంచందర్‌రెడ్డి, బుజ్జి, వీరమళ్ళ భానుమతివెంకటేశం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కరెంటోత్ శ్రీనునాయక్, మందుగుల బాలకృష్ణ, ఏపూరి సతీష్, ఉప్పల లింగస్వామి, జక్కలి ఐలయ్యయాదవ్, దోనూరి జైపాల్‌రెడ్డి, మాదవరెడ్డి, నాతి లక్ష్మణ్, డీలర్లు మహేశ్వరం స్వామి, కొన్‌రెడ్డి లక్ష్మయ్య, రాజు, యాదయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్న సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ఆర్డీఓ వెల్మ శేఖర్‌రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని లక్కారం గ్రామంలోని రేషన్ దుకాణంలో మంగళవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, కొయ్యడ సైదులు, కాసర్ల మంజుల, రామాలయం చైర్మన్ బొబ్బిళ్ల మురళి పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలి


రామన్నపేట: రాస్తారోకో చేస్తున్న సీపీఎం, ఎస్ఎఫ్ఐ నాయకులు


బీబీనగర్ : సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ, బీజేవైఎం నాయకులు

భువనగిరిటౌన్ : హెచ్‌సీయూ భూముల వేలాన్ని ఉపసంహరించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ, లావుడియ రాజు జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్ అన్నారు. మంగళవారం స్థానిక రైతు బజార్ వద్ద హెచ్‌సీయూ భూములపై ప్రభుత్వ తీరును నిరసిస్తూ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నిరసన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు నేహాల్, భవాని శంకర్, శ్రీవర్,అభినవ్ తదితరులు పాల్గొన్నారు. హెచ్‌సీయూ భూముల పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నాకు తరలివెళ్లకుండా ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ, సీపీఎం నాయకులను మంగళవారం పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

అరెస్టులను ఖండించాలి

ముందస్తు అక్రమ అరెస్టులను ఖండించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహాంగీర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. యూనివర్సిటీ ఎదుట నిర్వహించే ధర్నాకు తరలివెళ్లకుండా పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం తగదన్నారు. సభ్య సమాజం తలదించుకునేలా కాంగ్రెస్ ప్రజా పాలన ఉన్నదని విమర్శించారు.

భూములను రక్షించాలని రాస్తారోకో

యాదగిరిగుట్ట : హెచ్‌సీయూ భూములను రక్షించాలని కోరుతూ పట్టణ కేంద్రంలో మంగళవారం బీజేవైఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి రాస్తారోకో చేశారు. అనంతరం బీజేవైఎం నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు బోడ బుచ్చిబాబు, ఆకుల దేవేందర్, ఉమామహేశ్వర్, పందిరి సందీప్, విజయ్, అనిల్, మహేష్, భరత్, అరవింద్, నిఖిల్, భాను పాల్గొన్నారు.

హెచ్‌సీయూ విద్యార్థులపై దాడి అమానుషం

రామన్నపేట : హెచ్‌సీయూ విద్యార్థులపై పోలీసులు దాడి చేయడం అమానుషమని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య అన్నారు. హెచ్‌సీయూ విద్యార్థులపై దాడిని నిరసిస్తూ సీపీఎం నాయకులు మంగళవారం రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, కందుల హన్మంత్, కల్లూరి నాగేష్, విజయభాస్కర్, నీల ఐలయ్య, మెట్టు శ్ర వన్‌కుమార్, పుట్టల ఉదయ్, మేడి గణేష్, లెనిన్, అంబటి మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, జగతయ్య, లక్ష్మన్, నరేష్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : హెచ్‌సీయూ భూములను అమ్మొద్దని పోరాటం చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సీపీఎం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రలోని ఆపార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కార్యక్రమంలో జూకంటి పౌల్, శంకరయ్య, సత్యరాజయ్య, పిక్క గణేష్, గ్యార భాస్కర్ పాల్గొన్నారు.

ముందస్తు అరెస్టులు

గుండాల : హెచ్‌సీయూ భూముల పరిరక్షణ కోసం హెచ్‌సీయూ గేట్ ఎదుట చేపట్టిన ధర్నాకు తరలివెళ్లకుండా మంగళవారం స్థానిక సీపీఎం నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి పోతరబోయిన సత్యనారాయణ, రాజు పాల్గొన్నారు.

మోత్కూరు: యూనివర్సిటీ భూములను ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పేందుకు చేస్తున్న సర్కారు కుట్రను నిరసిస్తూ చేపట్టిన ధర్నాకు తరలి వెళ్లకుండా సీపీఎం, బీఆర్ఎస్ నాయకులను మంగళవారం ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి, గుండు వెంకటనర్సు, దడిపల్లి ప్రభాకర్, గనగాని రాజేష్, జంగ శివ, పబ్బు ప్రవీణ్, జిట్ట సాయికుమార్ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : హెచ్‌సీయూ భూముల పరిరక్షణ కోసం హైదరాబాద్‌లో తలపెట్టిన ధర్నాకు తరలివెళ్లకుండా మంగళవారం స్థానిక యువజన, విద్యార్థి నాయకులను పోలీసులు ముందుస్తుగా అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయినవారిలో బీఆర్ఎస్ యువన విభాగం జిల్లా నాయకుడు చింతకింది కిరణ్, ఎస్ఎఫ్ఐ మండల కన్వీనర్ గంగదేవి సాయినాథ్ తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

బీబీనగర్: హెచ్‌సీయూ భూములు పరిరక్షణ కోసం ఉద్యమిస్తున్న విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టును నిరసిస్తూ బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు అశోక్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి మహేందర్‌గుప్తా, మండల అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు గోపాల్‌రెడ్డి, వంశీగౌడ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): హెచ్‌సీయూ భూముల పరిరక్షించాలని డిమాండ్ చేసిన బీజేపీ, బీజేవైఎం నాయకులను అరెస్టు చేసినందుకు నిరసనగా మంగళవారం మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు సైరెడ్డి చంద్రారెడ్డి, లోడి వెంకటయ్య, యాస వెంకట్‌రెడ్డి, బోడ స్వామి, శబ్బనీసు నరసింహరావు, పరకాల రాంబాబు, స్వామి పాల్గొన్నారు. హెచ్‌సీయూ భూములు వేలం వేయొద్దని హైదరాబాద్‌లో నిర్వహించిన ధర్నాకు తరలి వెళ్తున్న సీపీఎం నాయకులను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి వేముల భిక్షం, రచ్చ గోవర్ధన్, పట్టణ కార్యదర్శి రాచమల్ల సత్తయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

ఇసుక డంప్‌లు స్వాధీనం

చౌటుప్పల్ రూరల్: మండలంలోని దండుమల్కాపురం గ్రామ పరిధిలోని ఇండస్ట్రీయల్ ఏరియాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌లను మంగళవారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా ఇసుక నిల్వ చేసి అమ్ముతున్న గ్రామానికి చెందిన ఎదుల గణేష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై చల్లా యాదవరెడ్డి తెలిపారు.

బెల్ట్ షాపులపై దాడులు

చౌటుప్పల్ రూరల్: మండలంలోని పెద్దకొండూర్ గ్రామంలో నిర్వహిస్తున్న బెల్ట్ దుకాణాలపై మంగళవారం పోలీసులు దాడులు నిర్వహించారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న బెల్ట్ షాపు నిర్వాహకుడు మాద రమేష్‌పై కేసు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట ఎస్సై కృష్ణమల్ సూర తెలిపారు.

గడ్డివాము దగ్ధం

రాజాపేట : మండలంలోని దూదివెంకటాపురం గ్రామంలో గడ్డివాము దగ్ధమైన సంఘటన మంగళవారం జరిగింది. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన నక్కీర్త ఆంజనేయులు తన వ్యవసాయ బావివద్ద పశువుల మేత కోసం గడ్డివామును నిల్వ చేశాడు. మంగళవారం మధ్యాహ్నం ఆంజనేయులు బావి వద్ద నుంచి ఇంటి వెళ్లి తిరిగి వచ్చే సరికి గడ్డివాము పూర్తిగా దగ్ధమైంది. కాగా ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు గడ్డివాముకు నిప్పుపెట్టి ఉంటారని పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకున్ని దర్యాప్తు చేస్తున్నారు.


దూదివెంకటాపురంలో దగ్ధమైన గడ్డివాము

నిరుపయోగంగా వాటర్ ట్యాంక్


బూర్జుబావిలో నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంక్

గుండాల : మండలంలోని బూర్జుబావి గ్రామంలో ప్రజల మంచి దాహార్తిని తీర్చేందుకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో 2020లో నిర్మించిన ఓవర్‌హెడ్ వాటర్‌ట్యాంకు వినియోగించడం లేదు. దీంతో ఈ ట్యాంక్ నిరుపయోగంగా మా రింది. వేసవిని దృష్టిలో ఉంచుకుని నిరుపయోగంగా ఉన్న వాటర్ ట్యాంకును వినియోగంలోకి తీసుకొచ్చి గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

పంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ

మోత్కూరు : మండలంలోని సదర్శాపురం గ్రామంలోని పంచాయతీ సిబ్బందికి మంగళవారం ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎండీ సయ్యద్ నూతన దుస్తులు పంపిణీ చేశారు. రంజాన్ పురస్కరించుకుని పంచాయతీ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.